హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- దళితులకు రూ. 12 లక్షలు ఇస్తానన్న హామీ ఏమైందని సీఎం రేవంత్‌రెడ్డికి సూటిప్రశ్న?
- మహేశ్వరం అభివృద్ధికి కృషి చేయాలని వినతి



కందుకూరులో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

కందుకూరు, సెప్టెంబర్ 11 : కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి రూ. 10 లక్షలు ఇచ్చి దళితులను ఆదుకున్నారని అన్నారు. ఈ పథకానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించినట్లు పేర్కొన్నారు. ఆచరణలో అమలు కాని హామీలను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిందన్నారు. తాము అధికారంలోకి వస్తే దళితులకు రూ. 12లక్షలు ఇస్తామన్న హామీ ఇంతవరకు ఎందుకు అమలు చేయడం లేదని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

మాజీ సీఎం కేసీఆర్ కృషి వల్లే మెడికల్ కళాశాల ఏర్పాటు

రాష్ట్ర ప్రభుత్వం మహేశ్వరం నియోజకవర్గానికి మెడికల్ కళాశాలను మంజూరు చేయడం సంతోషకరమని, సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. బుధవారం కందుకూరు మండల పరిషత్ సమావేశ హాల్‌లో 71 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ కృషి వల్లే మెడికల్ కళాశాల మంజూరైనట్లు పేర్కొన్నారు. ఇందుకోసం కృషి చేసిన కేటీఆర్, హరీష్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను ప్రారంభించి వచ్చే ఏడాది వరకు పూర్తి చేయాలని కోరారు. అభివృద్ధి కోసం రాజకీయాలను పక్కన పెట్టాలని, పంతాలు, పట్టింపులకు పోమని ప్రభుత్వానికి సహకరిస్తామని ఆమె పేర్కొన్నారు. అయితే సీఎం రేవంత్ సర్కారు రూ. 270 కోట్ల ఎస్టీఎఫ్, హెచ్‌ఎండీఏ నిధులను నిలిపివేసి నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నియోజవర్గంపై ప్రేమ ఉంటే గత ప్రభుత్వం మంజూరు చేసిన ఒక్క రూపాయి కూడా అడ్డుకోవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, తహసీల్దార్ గోపాల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డీ. చంద్రశేఖర్, మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, దశరథ ముదిరాజ్, పార్టీ మండలాధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మహిళా అధ్యక్షులు ఇందిరమ్మాదేవేందర్, ఎ మేఘనాథ్‌రెడ్డి,రాజశేఖర్‌రెడ్డి, జయమ్మ రాజు, యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తిక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, దామోదర్‌గౌడ్, సామయ్య, డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్లు ప్రకాశ్‌రెడ్డి, దేవీలాల్‌నాయక్, మేఘనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రామకృష్ణారెడ్డి, భూపాల్‌రెడ్డి, వై. శ్రీనివాస్, జీ. గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నేడు నాగోల్‌లో కబడ్డీ పోటీలు ప్రారంభం

ఎల్బీనగర్, సెప్టెంబర్ 11 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఉప్పల్ జోనల్ లేవల్ అండర్-14,17 బాల బాలికల కబడ్డీ పోటీలు గురువారం నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభిస్తున్నట్లు పాఠశాల హెచ్ఎం లక్ష్మీదేవి, పీడీ శంకర్‌నాయక్ తెలిపారు. పోటీలను ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, డీఈవో విజయకుమారి, కార్పొరేటర్ అరుణాసురేందర్‌యాదవ్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. పలువురు ప్రముఖులు హాజరుకానున్న ఈగా పోటీలను నోసా సహకారంతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి కృషితోనే మెడికల్ కళాశాల మంజూరు

ఆర్కేపురం, సెప్టెంబర్ 11 : మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి కృషితోనే మహేశ్వరం నియోజకవర్గానికి మెడికల్ కళాశాల మంజూరైందని బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ పేర్కొన్నారు. బుధవారం ఆర్కేపురంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత సీఎం కేసీఆర్ జిల్లాకొక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినప్పటికీ పట్టించుకోలేదన్నారు. మహేశ్వరం నియోజకవర్గానికి మెడికల్ కళాశాల మంజూరుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి చిత్తశుద్ధితో కృషి చేశారని, వారికి కృతజ్ఞతలు తెలిపారు.

టీపీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు

టీపీసీసీ నూతన అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ తదితరులు

ఎస్సీ వర్గీకరణ చేపడితే మ్యూలం తప్పదు..

సరూర్‌నగర్ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బాలకిషన్, మాల సంఘాల నాయకులు

ఆర్కేపురం, సెప్టెంబర్ 11 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆర్టికల్ 341కు వ్యతిరేకం అని, ఇది రాజ్యాంగ విరుద్ధమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బేర బాలకిషన్ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు నిరసనగా బుధవారం బేర బాలకిషన్, నర్సింగ్‌రావు, జంగ్లీ కిషన్, శివశంకర్, నరేశ్, పద్మాకర్, సునీల్, సంతోష్ ఆధ్వర్యంలో మాల సంఘాల నాయకులు సరూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 50లక్షల మంది మాలల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. మందకృష్ణ మాటలు నమ్మి తెలంగాణ ప్రభుత్వం తొందరపాటు చర్యలు చేపడితే సహించమని పేర్కొన్నారు. వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ రఘునందన్‌రావు ఇండ్లను ముట్టిడిస్తామన్నారు. రాష్ట్రంలో ఎస్సీ కులగనణ చెపట్టి తెలంగాణలో ఎస్సీలకు ఇప్పుడు ఉన్నటువంటి 15 నుంచి 20 శాతం వరకు రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు.

స్థాపితం: 21/12/1979, ఫోన్: 24520504, సెల్ నెం.9010200349
ది భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్
(ర.నెం.టి.వి.607)
(ఆర్థిక బ్యాంకు, ది హైదరాబాద్ (రంగారెడ్డి) జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్)
ఇం.నెం.17-2-626/4/ఎ, దోభీఘాట్ క్రాస్ రోడ్స్, సైదాబాద్, హైదరాబాద్-59.
సర్వసభ్య సమావేశపు నోటీసు
తేది. 29-09-2024 ఆదివారము,
సమయం : ఉదయం 11.30 గంటలకు
స్థలము: నాదర్‌గుల్‌లోని సంఘ కార్యాలయ ఆవరణలో
ది భాగ్యనగర్ రైతుసేవా సహకార సంఘం లిమిటెడ్ వారు తమ సంఘ తదుపరి సర్వసభ్య సమావేశం ఆదివారం తేది: 29-09-2024 ఉదయం: 11.30 గంటలకు నాదర్‌గుల్‌లోని సంఘ కార్యాలయ ఆవరణలో ఛైర్మన్ శ్రీ మర్రి నర్సింహారెడ్డి గారి అధ్యక్షతన జరుపుటకు నిర్ణయించడమైనది. కావున సంఘ సభ్యులందరు సకాలంలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాము.
ఇట్లు:
పాలకవర్గ అనుమతితో
పి.నారాయణ రెడ్డి
సెక్రటరీ
తేది : 12-09-2024

దూరవిద్య ఎంసీఏ పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 11: ఉస్మానియా యూనివర్సిటీ దూర విద్యాకేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సీడీఈ) ద్వారా అందించే ఎంసీఏ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్ పరీక్షలను ఈ నెల 20 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేయాలి

దివ్యాంగుడికి మూడుచక్రాల వాహనాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు దామోదర్‌గౌడ్

కందుకూరు, సెప్టెంబర్ 11 దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఆనేగౌని దామోదర్‌గౌడ్ తెలిపారు. మండలంలోని పులిమామిడి గ్రామానికి చెందిన బట్టు యాదయ్య ప్రమాదవశాత్తు రెండు కాళ్లు కోల్పోయాడు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె కృషితో మూడు చక్రాల చార్జింగ్ వాహనం మంజూరైంది. ఆ వాహనాన్ని బుధవారం గ్రామంలో మాజీ వైఎస్ ఎంపీపీ సంధ్యతో కలిసి దివ్యాంగుడికి అందజేశారు. ఈ సందర్భంగా దామోదర్‌గౌడ్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అండగా ఉండాలని కోరారు. ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జీతాలు చెల్లించకుంటే ఆందోళన చేపడుతాం..

సైదాబాద్, సెప్టెంబర్ 11 : మలక్‌పేట ఏరియా దవాఖానలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు నాలుగు నెలలుగా జీవితాలు చెల్లించడలేదని, వెంటనే చెల్లించాలని కోరుతూ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ నాయకులు బుధవారం దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ త్రిలోక్ శ్యామ్‌కు వినతిపత్రం అందజేశారు. మలక్‌పేట ఏరియా దవాఖానాలో పని చేస్తున్న కాం ట్రాక్ట్, శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ ఉద్యోగులకు గత నాలుగు నెలలుగా జీతాలు చెల్లించటం లేదని, దీంతో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవటం దారుణమన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు వెంటనే జీతాలను చెల్లించాలని, లేకుంటే ఆందోళనలు చేపడుతామని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ నాయకులు యూసుఫ్, నర్సింహులు హెచ్చరించారు.

ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు గమనించాలని సూచించారు.

సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం

సాయినాథ్‌కాలనీలో సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, సెప్టెంబర్ 11: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధి చూపడంలేదని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి విమర్శించారు. డివిజన్ పరిధిలోని బ్యాంకుకాలనీ, మల్లికార్జుననగర్, సాయినాథ్‌కాలనీ, వివేకానందనగర్ కాలనీల్లో బుధవారం ఆయన మార్నింగ్ వాక్ నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చింతలకుంట, మల్లికార్జున నగర్ నుంచి హర్ష టయోటా షోరూం మార్గంలో గత కొన్ని రోజులుగా మురుగునీరు పొంగిపొర్లుతున్న దని అన్నారు. అయినప్పటికీ డ్రైనేజీ సమస్యను అధికారులు పరిష్కరించలేదన్నారు. హెచ్ఎండబ్ల్యూఎస్, ఎస్‌డబ్ల్యూ అధికారులు ఇప్పటికైనా స్పందించి యూజీడీ సమస్యకు పరిష్కారం చూపాలని ఆయన కోరారు.

టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్‌గా నూనె ప్రభాకర్

నూనె ప్రభాకర్‌కు నియామకపత్రం అందజేస్తున్న అశోక్‌గౌడ్

ఆర్కేపురం, సెప్టెంబర్ 11 : ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, సమాచార హక్కు శాఖ కన్వీనర్‌గా హైకోర్టు న్యాయవాది నూనె ప్రభాకర్ నియమిత్తులయ్యారు. ఈ మేరకు బుధవారం ప్రభాకర్‌కు హ్యూమన్ రైట్స్ సమాచార హక్కు శాఖ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూనె ప్రభాకర్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గంజాయి విక్రేత అరెస్ట్

మన్సూరాబాద్, సెప్టెంబర్ 11: గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఎస్సై మల్లయ్య కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్, వాడి ఈ మహమూద్‌కు చెందిన మహ్మద్ బషీర్ అలియాస్ ఫైజల్ అలియాస్ సైఫన్(26) డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. వచ్చిన డబ్బుతో కుటుంబాన్ని పోషించడం కష్టంగా మారింది. జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని పథకం రచించాడు. తనకు తెలిసిన రాజేంద్రనగర్‌కు చెందిన నసీరుద్దీన్, షోయబ్ వద్ద గంజాయిని కొనుగోలు చేసి ఎల్బీనగర్‌లోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నాడు. బషీర్ గంజాయి విక్రయిస్తున్న విషయంపై ఎల్బీనగర్ పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు బషీర్ కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. ఎల్బీనగర్, ఎన్టీఆర్ నగర్‌లోని కూరగాయల మార్కెట్ వద్ద బుధవారం మధ్యాహ్నం గంజాయి విక్రయించేందుకు వచ్చిన బషీర్‌ను పోలీసులు పట్టుకున్నారు. బషీర్ వద్ద 18.03 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. కేసుతో ప్రమేయమున్న నసీరుద్దీన్, షోయబ్ పరారీలో ఉన్నారు.

నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు చేపట్టాలి

- బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్‌జీ

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్‌జీ

మలక్‌పేట, సెప్టెంబర్ 11 : భాగ్యనగర జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయాలని, బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్‌జీ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి అధ్యక్షతన మూసారాంబాగ్ ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆసక్తి ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్ 18002662020కు మిస్డ్ కాల్ ఇచ్చి బీజేపీ అనుబంధ సంస్థల్లో సభ్యత్వం పొందవచ్చునని తెలిపారు. ఘర్ ఘర్-గావ్ గావ్ నినాదంతో కార్యకర్తలు ముందుకు సాగి పెద్దసంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేయించాలని పిలుపు నిచ్చారు. తెలంగాణలో రామరాజ్య స్థాపనకు నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి రామకృష్ణ, కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మీమధుసూదన్‌రెడ్డి, కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి, సహదేవ్ యాదవ్, గజానంద్, వీరేంద్రబాబు, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్‌జీ, సీనియర్ న్యాయవాది రామారావు, నాయకులు రామ్‌కోటేశ్వర్‌రావు, గోపి, మంజులారెడ్డి, రమణసింగ్, భరత్, శ్రీకాంత్‌రెడ్డి, దినేష్ గౌలికర్, నరసింహ, హరిగౌడ్, మహిళా మోర్చా నాయకులు, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వమానవ సౌభ్రాతృత్వ దినోత్సవం

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, పాల్గొన్న అధ్యాపకులు

సైదాబాద్, సెప్టెంబర్ 11 : చంపాపేటలోని వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో బుధవారం విశ్వమానవ సౌభ్రాతృత్వ దినోత్సవం(యూనివర్సల్ బ్రదర్ హుడ్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గంధం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వామి వివేకానంద అమెరికాలోని చికాగో నగరంలో 1893 సెప్టెంబర్ 11న సర్వమత సమ్మేళనాన్ని నిర్వహించి చేసిన ప్రసంగానికి గుర్తుగా యూనివర్శిల్ బ్రదర్ హుడ్ డేగా జరుపుకుంటున్నామని తెలిపారు. భారత దేశ ఔన్నత్యాన్ని వివేకానందుడు ప్రపంచానికి తెలిసేలా, విశ్వమానవ సౌభ్రాతృత్వం అంటే ఇతర మతాలనుంచి మంచిని గ్రహించి, తమ జీవితాలను సుసంపన్నం చేసుకోవాలన్నారు. సంకుచితత్వాన్ని విడిచి ఎదుటి వారి అభివృద్ధికి సహకరించడమే అసలైన సౌభ్రాతృత్వమని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఇతరులకు ఆదర్శంగా జీవించడమే అసలైన సాఫల్యమని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు గంగా భార్గవి, సునీత, రాజారెడ్డి, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

మండపాల్లో లంబోదరుడికి పూజలు

సైదాబాద్, సెప్టెంబర్ 11 : వినాయక మండపాల్లో గణపయ్యకు భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. భజనలు, భక్తి సంగీత కార్యక్రమాలు, అన్నదానం నిర్వహిస్తుండటంతో మండపాల పరిసరాల్లో అధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. శ్రీ్ధాబాద్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సైదాబాద్ ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సంఘసేవకులు బద్దం సమర సింహారెడ్డి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. పలు ప్రాంతాల్లో వినాయక మండపాలను డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి సందర్శించి పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ ప్రతినిధులు కాటేకర్ మల్లేశ్, వెంకటేశ్, రవీందర్ యాదవ్, సుదర్శన్‌రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బొజ్జ గణపయ్యకు పూజలు

ఆర్కేపురం : ఆర్కేపురం షాప్స్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం గణపతి హోమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మూర్తి, సురేశ్‌కుమార్, కిరణ్, వినోద్, రవి, విజయశంకర్, నరేందర్‌రెడ్డి, రమేశ్ తదితరులు ఉన్నారు.

ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణపతికి వాటర్ వర్క్స్ డీజీఎం రవీంద్రనాథ్‌శర్మ, ఏఈ రామకృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

మన్సూరాబాద్ : వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఆర్టీసీ సూపర్‌వైజర్ కాలనీ, జడ్జెస్ కాలనీ, పద్మావతినగర్, కాస్మోపాలిటన్ కాలనీ, మన్సూరాబాద్ చౌరస్తాల్లో నెలకొల్పిన వినాయక మండపాలను ఆయన సందర్శించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగరాజు, బీఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు జగదీశ్‌యాదవ్, నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు : లేమూరులో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న భక్తులు, పాల్గొన్న మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తదితరులు

ఆర్కేపురంలో గణనాథుడికి పూజలు నిర్వహించిన ప్రతినిధులు

మలక్‌పేట : దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్-రంగారెడ్డి జిల్లాల రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ వినాయక మండపంలో పూజలు చేస్తున్న అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, అధ్యక్షుడు రవీందర్ తదితరులు

మన్సూరాబాద్ : గణనాథుడికి పూజలు చేస్తున్న పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తదితరులు

PUBLIC NOTICE
The General Public are hereby informed that, my client Sri Suresh Madduri S/o. Late Sri Rama Chary intends to purchase open residential Plot No. 193, admeasuring 225 Sq.Yards, equivalent to 188.12 Sq meters, in Sy. Nos. 540/6, 553/E, situated at Sai Rama Enclave-VI extension of Nadargul Village, Badangpet Municipality, Balapur Mandal, Ranga Reddy district Telangana State, from Smt. Dunkela Jangamma W/o. Sri Dunkela Jangaiah Yadav, Aged about 48 Years, Occ: House-wife, R/o. H.No.3-4-81/6, NTR Nagar, Mallapur, Uppal, Rangareddy District-500076, If anyone has got any objection to the said sale transaction, than such person or persons shall make their written objections with all the relevant documents upon which such claim is based within 7 days from the date of receipt of this notice, otherwise, my client will further proceed with the sale transaction and procures the sale deed. The claims made, thereafter, will not bind my clients.
Sd/- T. NAGI REDDY, SWARNALATA,
ADVOCATES,
H.No. 3-142/3/9, PLOT No. 166
SOUTH PART, ROAD No. 6,
SEVEN HILLS COLONY,
NANDHI HILLS, MEERPET,
BALAPUR MANDAL, HYDERABAD-500097.
9392040211, 8790743756

రూ. 3.33 లక్షలు పలికిన జిల్లా కోర్టు గణేశ్ లడ్డూ

రంగారెడ్డి జిల్లా కోర్టులు, సెప్టెంబర్ 11(నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా కోర్టుల ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేషుడు లడ్డూ వేలం బుధవారం హోరాహోరీగా జరిగింది. వేలంలో లడ్డూని రూ. 3.33 లక్షలకు న్యాయవాది మడుపు శశికాంత్ దక్కించుకున్నాడు. బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి కొండల్‌రెడ్డి, జీ. కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలానికి న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారి శాన్వికరావు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అలరించింది. కోర్టుకు హాజరైన కక్షిదారులు, న్యాయవాదులకు ఆకుల మహేశ్‌కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అనంతరం గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గంతోపాటు సొసైటీ డైరెక్టర్ బాచిరెడ్డి శాయిరెడ్డి, ఫుడ్ కమి